

గన్‌పార్క్ వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్న కేటీఆర్, హరీశ్‌రావు, సబిత, పల్లా, కోవ లక్ష్మి, మల్లారెడ్డి, గంగుల, కౌశిక్‌రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, చింతా ప్రభాకర్, సంజయ్‌కుమార్, మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, కోటిరెడ్డి, తాతా మధు, శేరి సుభాశ్‌రెడ్డి, నవీన్‌కుమార్, బాల్క సుమన్ తదితరులు




గన్‌పార్క్ వద్ద హరీశ్‌రావును ఎత్తుకెళుతున్న పోలీసులు

## ప్రకటించాల్సింది రిక్రూటింగ్ ఏజెన్సీలే

**వాస్తవానికి** జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వాలు ప్రకటించవు. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ఏజెన్సీలు మాత్రమే ప్రకటించాల్సి ఉంటుంది. కమిషన్ సభ్యులు, బోర్డు సభ్యులు భేటీ అయ్యి.. ఆర్థికశాఖ ఆమోదం తెలిపిన పోస్టుల పూర్వాపరాలను పరిశీలించి ఎప్పుడు ఏ ఉద్యోగాలను భర్తీచేయాలో నిర్ణయించి ఆయా సంస్థలు మాత్రమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తాయి. యూపీఎస్సీ (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) సైతం ఇదే తరహా సంప్రదాయాన్ని పాటిస్తున్నది. ఇలా రాజ్యాంగబద్ధంగా ప్రణాళికలతో రూపొందించి, ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కే చట్టబద్ధత ఉంటుంది. ఇవే చెల్లుబాటు అవుతాయి. కానీ రాజ్యాంగబద్ధంగా నియమితులైన కమిషన్, బోర్డు సభ్యులు చేయాల్సిన పనిని కాంగ్రెస్ ప్రభుత్వం తమ సొంత కార్యక్రమంగా మార్చేసింది. అంటే టీఎస్పీఎస్సీ సహా ఇతర రిక్రూటింగ్ ఏజెన్సీలను తమ జేబు సంస్థల్లా మార్చేసిందన్న విమర్శలు వస్తున్నాయి. సభలో జాబ్‌క్యాలెండర్‌ను ప్రకటించిన తీరుపైనా నిరుద్యోగులు పెదవివిరుస్తున్నారు.

### లోకం పోకడ




మీరు దూకుడు తగ్గించుకోవాలని గుర్తుచేసేలా ఇలా మార్చాను!

# జాబ్‌లెస్ క్యాలెండర్

➤ మొదటిపేజీ తరువాయి...

జాబ్ క్యాలెండర్‌లో ఇవేవీ లేవు. కేవలం ఫలానా నెలలో నోటిఫికేషన్ ఇస్తాం.. ఫలానా నెలలో పరీక్ష నిర్వహిస్తామన్న వివరాలు మాత్రమే ప్రకటించారు. యూపీఎస్సీ తరహా జాబ్ క్యాలెండర్ అంటే ఇదేనా? అని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. పైగా భర్తీచేసే పోస్టుల సంఖ్యను కూడా ఈ క్యాలెండర్‌లో పేర్కొనకపోవడంపై మండిపడుతున్నారు. ఇప్పటికే జాబ్ క్యాలెండర్ విషయంలో తీవ్ర జాప్యం జరిగింది. కాంగ్రెస్ ప్రకటించిన అభయహస్తం మ్యానిఫెస్టోలో జూన్ 2నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17లోపు నియామకాలు పూర్తిచేస్తామని ఢంకా బజాయించింది. జూన్ పోయి సెప్టెంబర్ సమీపిస్తున్నా ఇంత వరకు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీచేయలేదు. ఈ విషయంలో పూర్తిగా విఫలం కావడమే కాకుండా 8 నెలలు ఆలస్యం చేసి తేదీ ల్లేకుండా జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీలో ప్రకటించింది. 'గతంలో ఇచ్చిన ప్రకటనకే దిక్కూమొక్కూలేదు. ఇప్పుడు ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌పైనా నమ్మకం లేదు.. తప్పించుకునేందుకే ఇలా తేదీల్లేకుండా క్యాలెండర్ ప్రకటించినట్టు ఉన్నది' అని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు.

- గ్రేడ్ -2 ల్యాబ్‌టెక్నిషియన్ పోస్టులకు ఈ ఏడాది సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ ఇచ్చి నవంబర్‌లో పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రిపరేషన్‌కు సమయమివ్వకపోవడంపై నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు.
- గ్రూప్-1 మెయిన్స్, గ్రూప్-3 పరీక్షల షెడ్యూల్ ఇప్పటికే విడుదలైంది. మెయిన్స్‌ను అక్టోబర్ 21 నుంచి 27 వరకు, గ్రూప్ -3 పరీక్షలు నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ రెండు తేదీలను గతంలోనే ప్రకటించగా, వీటినీ కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌లో కలిపి తన ఖాతాలో వేసుకున్నది. గ్రూప్ -2 పరీక్షదీ ఇదే పరిస్థితి.
- ఏఈఈ, సబ్ ఇంజినీర్ పోస్టులకు బీఈ, బీటెక్ వాళ్లు అర్హులు. ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్‌లోని పోస్టులను ట్రాన్స్‌కో ద్వారా, గెజిటెడ్ క్యాటగిరీ ఇంజినీరింగ్ పోస్టులను టీజీపీఎస్సీ ద్వారా వేర్వేరుగా భర్తీచేస్తామని ప్రకటించారు. ఈ రెండింటి నోటిఫికేషన్‌ను ఈ అక్టోబర్‌లో జారీచేసి, 2025 జనవరిలో పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అంటే రెండింటికీ పోటీపడే అర్హత గలవారికి తీవ్ర నష్టం జరిగే ప్రమాదమున్నది. పోస్టుల భర్తీకి తగు వ్యవధినిస్తామని చెప్పడమేంటే ఇదేనా? అంటూ అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు.
- టెట్ అనేది అర్హత పరీక్ష. దీని ద్వారా భర్తీచేసే పోస్టులేం ఉండవు. కానీ డీఎస్సీలో ఈ మార్కులకు వెయిటేజీ మాత్రమే ఉంటుంది. ఇలాంటి పరీక్షను సైతం జాబ్ క్యాలెండర్‌లో చేర్చి, ఈ ఏడాది నవంబర్‌లో, 2025 ఏప్రిల్‌లో టెట్ నిర్వహిస్తామని ప్రకటించారు.
- ప్రభుత్వ డిగ్రీ లెక్చరర్లు, గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టులు ఒకే రకానికి చెందినవి. ప్రభుత్వ డిగ్రీ లెక్చరర్ పోస్టులను టీజీపీఎస్సీ ద్వారా, గురుకుల పోస్టులను టీఆర్ఈఐఆర్బీ ద్వారా భర్తీచేస్తామని పేర్కొన్నారు. ఇందుకు ఈ రెండు సంస్థలు వేర్వేరుగా నోటిఫికేషన్ ఇవ్వనుండగా, 2025 జూన్‌లోనే రెండింటికీ నోటిఫికేషన్ ఇచ్చి 2025 సెప్టెంబర్‌లో పరీక్షలు పెడతామని ప్రకటించారు.

### చట్టబద్ధత ఏదీ?

జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీలో పెట్టి చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ నేతలు పదేపదే ప్రకటించి ఇప్పుడు పూర్తిగా విస్మరించారు. తాజాగా శుక్రవారం అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటన మాత్రమే చేశారు. చట్టబద్ధత కల్పించడమంటే స్పీకర్ ఆమోదంతో తొలుత బిల్లు రూపంలో అసెంబ్లీలో ప్రవేశపెడతారు. దీనిపై చర్చించి ఆమోదిస్తారు. అనంతరం గవర్నర్ ఆమోదానికి పంపిస్తారు. ఆ తర్వాత గెజిట్ విడుదలవుతుంది. ఒకవేళ చట్టబద్ధత కల్పించి షెడ్యూల్స్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేయలేకపోతే దోషిగా నిలబడాల్సి వస్తుందని గ్రహించే ఇలా ఉత్తుత్తి ప్రకటన చేసిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**యూపీఎస్సీ జాబ్ క్యాలెండర్ ఇలా**

| నియామక పరీక్ష | నోటిఫికేషన్ జారీ | దరఖాస్తు గడువు | పరీక్ష తేదీ | పరీక్ష రోజులు |
|---|---|---|---|---|
| కంబైన్డ్ జియో సైంటిస్ట్ (ప్రిలిమినరీ) | 4-9-2024 | 24-9-2024 | 9-2-2025 | ఒకరోజు |
| ఇంజినీరింగ్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) | 18-9-2024 | 8-10-2024 | 9-2-2025 | ఒకరోజు |
| సీబీఐ (డీఎస్పీ) ఎల్‌డీసీఈ | 27-11-2024 | 17-12-2024 | 8-3-2025 | 2 రోజులు |
| సీఐఎస్‌ఎఫ్ ఏసీ (ఈఎక్స్‌ఈ) | 4-12-2024 | 24-12-2024 | 9-3-2025 | ఒక రోజు |
| ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ ఎగ్జామ్ | 11-12-2024 | 31-12-2024 | 13-4-2025 | ఒకరోజు |

**2024-25 జాబ్ క్యాలెండర్ వివరాలు**

| పోటీ పరీక్ష | నోటిఫికేషన్ నెల | నిర్వహించే నెల | రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ |
|---|---|---|---|
| గ్రూప్-1 మెయిన్స్ | ఇప్పటికే ఇచ్చారు | అక్టోబర్ -24 | టీజీపీఎస్సీ |
| గ్రూప్-3 | ఇప్పటికే ఇచ్చేశారు | నవంబర్- 24 | టీజీపీఎస్సీ |
| ల్యాప్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ | సెప్టెంబర్-24 | నవంబర్ - 24 | ఎంహెచ్‌ఎస్‌ఆర్బీ |
| గ్రూప్-2 | ఇప్పటికే ఇచ్చారు | డిసెంబర్-24 | టీజీపీఎస్సీ |
| ఏఈఈ (విద్యుత్ విభాగం) | అక్టోబర్ -24 | జనవరి -25 | టీజీ ట్రాన్స్‌కో |
| గెజిటెడ్ క్యాటగిరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ | అక్టోబర్ -24 | జనవరి-25 | టీజీపీఎస్సీ |
| టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ | నవంబర్-24 | జనవరి -25 | స్కూల్ ఎడ్యుకేషన్ |
| గ్రూప్-1 (ప్రిలిమినరీ అసిస్టెంట్ కన్జర్వేటర్) | అక్టోబర్-24 | ఫిబ్రవరి-25 | టీజీపీఎస్సీ |
| గెజిటెడ్ స్కేల్ అదర్ ప్రొఫెషనల్ సర్వీసెస్ | జనవరి-25 | ఏప్రిల్ - 25 | టీజీపీఎస్సీ |
| డీఎస్సీ (టీచర్స్) | ఫిబ్రవరి-25 | ఏప్రిల్ -25 | స్కూల్ ఎడ్యుకేషన్ |
| ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ | ఫిబ్రవరి-25 | మే-25 | టీజీపీఎస్సీ |
| టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ | ఏప్రిల్ -25 | జూన్-25 | స్కూల్ ఎడ్యుకేషన్ |
| గ్రూప్-1 మెయిన్స్ (ప్రిలిమినరీ అసిస్టెంట్ కన్జర్వేటర్) | --- | జూలై-25 | టీజీపీఎస్సీ |
| ఎస్సై(రాత పరీక్ష) | ఏప్రిల్ -25 | ఆగస్టు -25 | టీజీపీఆర్బీ |
| కానిస్టేబుల్ (రాత పరీక్ష) | ఏప్రిల్ -25 | ఆగస్టు -25 | టీజీపీఆర్బీ |
| అకడమిక్ పోస్టెస్ ఇన్ డిగ్రీ కాలేజెస్ | జూన్ -25 | సెప్టెంబర్ - 25 | టీజీపీఎస్సీ |
| డిగ్రీ అధ్యాపకులు | జూన్ -25 | సెప్టెంబర్ -25 | టీఆర్ఈఐఆర్బీ |
| గ్రూప్ -2 (ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్) | మే-25 | అక్టోబర్ - 25 | టీజీపీఎస్సీ |
| గ్రూప్ - 3 (గ్రూప్-4 కలుపుకొని) | జూలై-25 | నవంబర్ - 25 | టీజీపీఎస్సీ |
| వివిధ ఎగ్జిక్యూటివ్ క్యాడర్ పోస్టులకు నోటిఫికేషన్ | జూలై - 25 | నవంబర్ - 25 | ఎస్‌సీసీఎల్ |

**UNION PUBLIC SERVICE COMMISSION**
**PROGRAMME OF EXAMINATIONS/RECRUITMENT TESTS (RTs) -2025**

| Sl. No. | Name of Examination | Date of Notification | Last Date for receipt of Applications | Date of commencement of Exam | Duration of Exam |
|---|---|---|---|---|---|
| 1. | Reserved for UPSC RT/ Examination | | | 11.01.2025 (Saturday) | 2 DAYS |
| 2. | Combined Geo-Scientist (Preliminary) Examination, 2025 | 04.09.2024 | 24.09.2024 | 09.02.2025 (Sunday) | 1 DAY |
| 3. | Engineering Services (Preliminary) Examination, 2025 | 18.09.2024 | 08.10.2024 | 09.02.2025 (Sunday) | 1 DAY |
| 4. | CBI (DSP) LDCE | 27.11.2024 | 17.12.2024 | 08.03.2025 (Saturday) | 2 DAYS |
| 5. | CISF AC(EXE) LDCE-2025 | 04.12.2024 | 24.12.2024 | 09.03.2025 (Sunday) | 1 DAY |
| 6. | N.D.A. & N.A. Examination (I), 2025 | 11.12.2024 | 31.12.2024 | 13.04.2025 (Sunday) | 1 DAY |
| 7. | C.D.S. Examination (I), 2025 | | | | |
| 8. | Civil Services (Preliminary) Examination, 2025 | 22.01.2025 | 11.02.2025 | 25.05.2025 (Sunday) | 1 DAY |
| 9. | Indian Forest Service (Preliminary) Examination, 2025 through CS(P) Examination 2025 | | | | |
| 10. | Reserved for UPSC RT/ Examination | | | 14.06.2025 (Saturday) | 2 DAYS |
| 11. | I.E.S./I.S.S. Examination, 2025 | 12.02.2025 | 04.03.2025 | 20.06.2025 (Friday) | 3 DAYS |
| 12. | Combined Geo-Scientist (Main) Examination, 2025 | | | 21.06.2025 (Saturday) | 2 DAYS |
| 13. | Engineering Services (Main) Examination, 2025 | | | 22.06.2025 (Sunday) | 1 DAY |
| 14. | Reserved for UPSC RT/ Examination | | | 05.07.2025 (Saturday) | 2 DAYS |
| 15. | Combined Medical Services Examination, 2025 | 19.02.2025 | 11.03.2025 | 20.07.2025 (Sunday) | 1 DAY |
| 16. | Central Armed Police Forces (ACs) Examination, 2025 | 05.03.2025 | 25.03.2025 | 03.08.2025 (Sunday) | 1 DAY |
| 17. | Reserved for UPSC RT/ Examination | | | 09.08.2025 (Saturday) | 2 DAYS |
| 18. | Civil Services (Main) Examination, 2025 | | | 22.08.2025 (Friday) | 5 DAYS |
| 19. | N.D.A. & N.A. Examination (II), 2025 | 28.05.2025 | 17.06.2025 | 14.09.2025 (Sunday) | 1 DAY |
| 20. | C.D.S. Examination (II), 2025 | | | | |
| 21. | Reserved for UPSC RT/ Examination | | | 04.10.2025 (Saturday) | 2 DAYS |
| 22. | Reserved for UPSC RT/ Examination | | | 01.11.2025 (Saturday) | 2 DAYS |
| 23. | Indian Forest Service (Main) Examination, 2025 | | | 16.11.2025 (Sunday) | 7 DAYS |
| 24. | S.O./Steno (GD-B/GD-I) LDCE | 17.09.2025 | 07.10.2025 | 13.12.2025 (Saturday) | 2 DAYS |
| 25. | Reserved for UPSC RT/ Examination | | | 20.12.2025 (Saturday) | 2 DAYS |

Note: The dates of notification, commencement and duration of Examinations/ RTs are liable to alteration, if the circumstances so warrant.

### యూపీఎస్సీ జాబ్ క్యాలెండర్

ఇది యూపీఎస్సీ జాబ్ క్యాలెండర్. ఇందులో నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారు? దరఖాస్తుకు చివరి తేదీ, పరీక్ష నిర్వహణ తేదీ, ఎన్నిరోజులు పరీక్షలు నిర్వహిస్తారనే పూర్తి సమాచారం ఉంటుంది. శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన జాబ్‌క్యాలెండర్‌లో మాత్రం కేవలం ఏ నెలలో ఏ పరీక్ష నిర్వహిస్తారనే విషయం తప్ప, మిగతా వివరాలు లేకపోవటంపై దీనితో ఒరిగేదేమీ లేదని నిరుద్యోగులు విమర్శిస్తున్నారు.

# జాబ్ క్యాలెండర్ ప్రకటించాం

- హామీ మేరకు అమలు చేస్తున్నం
- గత ప్రభుత్వంలో లీకులు, వాయిదాలు
- పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం
- అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రకటన



హైదరాబాద్, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : 'నిరుద్యోగ యువతీ యువకుల ఆశలు నెరవేర్చేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ముందే చెప్పినం.. ఆ విధంగానే సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తున్నం' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో శుక్రవారం ప్రకటించారు. జాబ్ క్యాలెండర్ ప్రకటనకు ముందు ఆయన ప్రసంగిస్తూ గత ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాల ప్రకటనలు, రద్దు, వాయిదాలు, ప్రశ్నపత్రాల లీకులు, పరీక్ష తేదీల ఓవర్ లాప్‌తో ఇబ్బందులు ఎదురయ్యాయని ఆరోపించారు. గత ప్రభుత్వంలో గ్రూప్ 1 పరీక్ష రెండుసార్లు రద్దయిందని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనకు సీఎం రేవంత్‌రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి కలిసి యూపీఎస్సీ కమిషన్ చైర్మన్‌ను సంప్రదించారని చెప్పారు. సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి యూపీఎస్సీ, కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను అధ్యయనం చేయించామని తెలిపారు. గ్రూప్-1 నోటిఫికేషన్‌లో అదనంగా 60 పోస్టులు జోడించి 563 ఖాళీల కోసం కొత్తగా నోటిఫికేషన్ జారీ చేశామని వివరించారు. ఇటీవల ప్రిలిమినరీ ఫలితాలు ప్రకటించామని, ఈ ఏడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షల షెడ్యూల్ విడుదల చేశామని చెప్పారు. అధికారంలోకి రాగానే 32,410 మంది నిరుద్యోగ యువతకు నియామక ఉత్తర్వులు జారీ చేశామని, అదనంగా 13,505 ఉద్యోగాల నియామకం చివరి దశకు చేరిందని తెలిపారు. 11,022 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల మధ్య తగిన సమయం లేకపోవడంతో నిరుద్యోగుల కోరిక మేరకు ఆగస్టు 7, 8 తేదీల్లో జరగాల్సిన గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేశామని చెప్పారు. గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో జాబ్ క్యాలెండర్ గురించి చర్చించి ఆమోదించామని, 2024-25 జాబ్ క్యాలెండర్‌ను సభ్యులందరికీ జారీ చేశామని చెప్పి, జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్టు సభలో ప్రకటించారు.

### స్కిల్స్ వర్సిటీ బిల్లుకు మండలి ఆమోదం

**ఎస్సీ వర్గీకరణ, సుప్రీంకోర్టు తీర్పుపైనా చర్చ**

**స్వాగతించిన బీఆర్‌ఎస్ పక్ష నేత మధుసూదనాచారి**

హైదరాబాద్, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ శాసన మండలి సమావేశాలు ఆరో రోజు ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం ఉదయం 10 గంటలకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశాలు ప్రారంభమైన వెంటనే ప్రత్యేక మోషన్స్‌పై ఉపాధ్యాయ సభ్యులు రఘోత్తమ్‌రెడ్డి, నర్సిరెడ్డి, ఎంఎస్‌ఎన్‌రెడ్డి, నవీన్‌కుమార్, తాతామధు, వాణీదేవి, టీ జీవన్‌రెడ్డి, తీన్మార్ మల్లన్న, బల్మూరి వెంకట్, బేగ్ తదితరులు మాట్లాడారు. తీన్మార్ మల్లన్న, బల్మూరి వెంకట్, జీవన్‌రెడ్డి, అల్గుబెల్లి నర్సిరెడ్డి పిటిషన్లు అందించారు. కాగ్ 2023 ఆడిట్ రిపోర్ట్‌ను ప్రవేశపెట్టారు. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించి 2014-15 నుంచి 2019-20 వరకు వార్షిక నివేదికలు సభ ముందుంచారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ, సుప్రీంకోర్టు తీర్పుపై సభలో చర్చ జరిగింది. సుప్రీంకోర్టు తీర్పును బీఆర్‌ఎస్ సభాపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి స్వాగతించారు. అనంతరం గోరటి వెంకన్న మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలులో ప్రభుత్వం ఎందుకు తొందరపడుతున్నదని ప్రశ్నించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బిల్లుపై చర్చ జరిగింది. పలువురు సభ్యులు సూచనలు, సలహాలివ్వడంతో పాటు అనేక సందేహాలు వ్యక్తం చేశారు. డిగ్రీ, పీజీ స్థాయిలో యువతకు నైపుణ్యాలు రాత్రికి రాత్రే నేర్పిస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని, పాఠశాల స్థాయి నుంచే నైపుణ్యాలు నేర్పించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ సూచించారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం నిధులు ఎలా సమీకరిస్తారని, బోధకులను ఏ ప్రాతిపదికన నియమిస్తారని, అడ్మిషన్ల విధానం, స్టూడెంట్ అవుట్‌రీచ్ ఎలా ఉంటుందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ ఎస్ వాణీదేవి ప్రశ్నించారు. రాష్ట్రంలో ఐటీఐలు, పలు యూనివర్సిటీలు ఖాళీ అవుతున్నాయని, వాటిలో స్కిల్స్ యూనివర్సిటీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు సూచించారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై అనేక అనుమానాలున్నాయని, మరింత లోతైన అధ్యయనం చేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తాతామధు అభిప్రాయపడ్డారు. చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ అగ్రికల్చర్, డైరీ టెక్నాలజీ, వెటర్నరీ వంటి అంశాలపై యువతకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోర్సులను ప్రవేశ పెట్టాల్సిన అవసరముందని పేర్కొన్నారు. మధుసూదనాచారి, టీ జీవన్‌రెడ్డి, ఎంఎస్ఎన్ రెడ్డి తదితరులు అభిప్రాయాలు తెలిపారు. అనంతరం బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించారు.

#### సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం



ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును బీఆర్‌ఎస్ స్వాగతిస్తున్నది. ఎస్సీ వర్గీకరణపై 2014లోనే నాటి సీఎం కేసీఆర్ అన్ని పార్టీల ఆమోదంతో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. ప్రధానిని కలిసిన ప్రతి సందర్భంలో ఒత్తిడి కూడా తెచ్చారు. ఈ తీర్పు రావడంలో కేసీఆర్ పాత్ర కూడా కీలకం. ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నా. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటును ఆహ్వానిస్తున్నాం. ప్రస్తుత విద్యావ్యవస్థలో 20 ఏండ్లు చదివిన తర్వాత ఉద్యోగాల్లో చేరే సమయానికి ప్రత్యేక కోర్సులు చదవాల్సి వస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో స్కిల్స్ యూనివర్సిటీ రావడం మంచి పరిణామం.

– సిరికొండ మధుసూదనాచారి, బీఆర్‌ఎస్ పక్ష నేత

#### మాలల హక్కుల కోసం ఉద్యమిస్తాం



దేశంలో మెజార్టీ ప్రజల డిమాండ్ ఎస్సీ వర్గీకరణ. మాల-మాదిగల మధ్య కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయి. దమాషా ప్రకారం మాలలకు వాటా ఇవ్వాలి. నిష్పక్షపాతంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి. మాదిగలకు వ్యతిరేకం కాదు. మాలల రిజర్వేషన్ హక్కుల కోసం ఉద్యమించాలి. వర్గీకరణ ఉద్యమాన్ని రాజకీయ నాయకులు స్వలాభం కోసం వాడుకున్నారు. వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకంత ఉత్సాహం చూపిస్తున్నది?

–గోరటి వెంకన్న, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ


#### పాలేరు ఆయకట్టుకు అన్యాయం



సీతారామ ప్రాజెక్టు నీళ్లను మంత్రులు తమ సొంత ప్రాంతాలైన మధిర, సత్తుపల్లికి తీసుకెళ్తున్నారు. దీనివల్ల పాలేరుకు అన్యాయం జరుగుతున్నది.

–తాతా మధు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ

#### తలసేమియాను ఆరోగ్యశ్రీలో చేర్చాలి



ఆరోగ్య శ్రీ సేవల్లో తలసేమియా వ్యాధిని చేర్చాలి. తలసేమియా బాధితులు నెలల వ్యవధిలో కొత్త రక్తం ఎక్కించుకోవాల్సి ఉంటుంది.

–నవీన్‌కుమార్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ



రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్వీ నాయకులు

## ఓయూలో రాహుల్ దిష్టిబొమ్మ దహనం

### జాబ్ క్యాలెండర్‌తో నిరుద్యోగులకు ఏం ఒరుగుతుంది?

### బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షుల మండిపాటు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 2: కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌తో నిరుద్యోగులకు ఏం ఒరుగుతుందని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు ప్రశ్నించారు. నిరుద్యోగులను మరోసారి మోసం చేసేందుకే కాంగ్రెస్ సర్కారు జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిందని మండిపడ్డారు. క్యాలెండర్‌లో ఉద్యోగ ఖాళీల గురించి లేకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిన రాహుల్‌గాంధీ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో ఓయూ ఎన్సీసీ గేటు ఎదుట రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని నల్లకుంట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్‌లో పరీక్ష తేదీలు, అర్హతలు తప్ప మరేవీ లేవని, కేవలం స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా దీన్ని విడుదల చేసినట్టు తెలుస్తున్నదని విమర్శించారు. నిరుద్యోగులను తమ రాజకీయాలకు బలి చేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్, శిగ వెంకటేశ్ గౌడ్, జంగయ్య, కాటం శివ, నాగేందర్, అవినాశ్, మిథున్ ప్రసాద్, రామకృష్ణ, ప్రశాంత్‌గౌడ్, వెంకటేశ్, కొంపల్లి నరేశ్, పవన్, రాకేశ్, సాయి, సందీప్, వంశీ పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ బోగస్: వేముల ప్రశాంత్‌రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : జాబ్ క్యాలెండర్ కాంగ్రెస్ ప్రభుత్వం బోగస్ క్యాలెండర్‌ను హడావుడిగా ప్రకటించి నిరుద్యోగ యువతను మోసం చేసిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌పై సభలో చర్చ జరపాలని కోరితే, కేవలం తేదీలు ప్రకటించి చేతులు దులుపుకొన్న సర్కార్‌కు యువత బుద్ధి చెప్తుందని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 1.63 లక్షల ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత మంది బిడ్డను తమ బిడ్డ అని చెప్పుకొంటూ ఇచ్చిన 30 వేల ఉద్యోగాల నియామక పత్రాలు కూడా కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్షలు నిర్వహించి ఫలితాలు రెడీచేసి ఉంచినవే అని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లోని యువకులు, నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి రాగానే మొదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలతో కూడిన జాబ్ క్యాలెండర్‌ను రిలీజ్ చేస్తామని కాంగ్రెస్ నమ్మించిందని, ఎన్నికల్లో వారికి బస్సులిచ్చి ఊరూరా తిప్పి ప్రచారానికి వాడుకున్నదని, ఇప్పుడు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా మోసం చేసిందని దుయ్యబట్టారు. నిరుద్యోగుల పక్షాన బీఆర్‌ఎస్ పోరాటంతో ఆదరా బాదరాగా ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌లో రెండు లక్షల ఉద్యోగాల సంఖ్య చెప్పకపోవడం యువతను కాంగ్రెస్ నమ్మించి మోసం చేయడమేనని విమర్శించారు. ఓట్ల కోసం యువతను వాడుకున్న రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, ఓయూకు వచ్చి నిరుద్యోగులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## మైసూర్ బజ్జీలో మైసూర్‌లానే జాబ్ క్యాలెండర్‌లో జాబులు

- బీఆర్‌ఎస్ నేత వై సతీశ్‌రెడ్డి ఎద్దేవా



హైదరాబాద్, ఆగస్టు 2(నమస్తే తెలంగాణ): ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది జాబ్ క్యాలెండర్ కాదని, పబ్లిసిటీ స్టంట్ అని బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి విమర్శించారు. మైసూర్ బజ్జీలో మైసూర్‌లానే కాంగ్రెస్ ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌లో జాబులున్నాయని ఎద్దేవాచేశారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలని చెప్పి.. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్‌లో ఎన్ని ఉద్యోగాలిస్తారో చెప్పకపోవడాన్ని బట్టిచూస్తే నిరుద్యోగులపై కాంగ్రెస్ వైఖరి తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో విమర్శలు గుప్పించారు. జాబ్ క్యాలెండర్‌తో నిరుద్యోగులకు ఎలాంటి భరోసా ఇవ్వలేదని పేర్కొన్నారు. ఎన్ని ఉద్యోగాలిస్తారో లెక్క చెప్పకుండా జాబ్ క్యాలెండర్ ఇచ్చారని, ఉద్యోగాల సంఖ్య, నోటిఫికేషన్ తేదీ, అప్లికేషన్ల ప్రారంభ, ముగింపు తేదీలు, పరీక్ష తేదీ వంటి అన్ని అంశాలు ఉంటేనే దాన్ని జాబ్ క్యాలెండర్ అంటారని, అవేం లేకుండానే ఏదో కాగితం పట్టుకొచ్చి దానికి జాబ్ క్యాలెండర్ అని పేరు పెట్టడం కాంగ్రెస్‌కే చెల్లిందని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీల మాదిరిగానే జాబ్ క్యాలెండర్ కూడా బోగస్ అని స్పష్టమైందని, ఎన్నికల సమయంలో అలవిగాని హామీలిచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు అందర్నీ మోసం చేస్తున్నదని, ఏ నిరుద్యోగులను అడ్డుపెట్టుకొని ఎన్నికల్లో గెలిచిందో ఇప్పుడు ఆ నిరుద్యోగుల బతుకులనే ఆగం చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఘోరమైన మోసం చేసిన కాంగ్రెస్‌కు నిరుద్యోగులే గోరీ కడుతారని హెచ్చరించారు.

## రేవంత్.. మీ సభ్యత్వం ఉంటదో? లేదో?

**మీరు అమెరికా వెళ్లాక ముఖ్యమంత్రి పదవికే ఎసరు: ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**

హైదరాబాద్, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ): 'మా సభ్యత్వం రద్దవుతుందో లేదో కానీ.. ముందు అమెరికా పర్యటనకు వెళ్లి వచ్చేసరికి మీ సభ్యత్వం ఉంటదో? ఉండదో? చూసుకోండి' అని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. 'తెలంగాణ మహిళల కోసం మా సభ్యత్వం రద్దు చేస్తే అభ్యంతరం లేదు. మాదేమో కానీ అమెరికా వెళ్లి వచ్చేసరికి మీ ముఖ్యమంత్రి పదవి, మీ సభ్యత్వం రద్దు కావచ్చు చూసుకోండి. ఖమ్మం, నల్లగొండ మంత్రులు మీ సభ్యత్వం రద్దు చేసేలా ఉన్నారు. ఆ బాంబు ఎప్పుడు పేలుతుందో చూసుకోండి' అని సీఎం రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని, ప్రజా సమస్యలను లేవనెత్తే అవకాశం కల్పించడం లేదని ధ్వజమెత్తారు. హుజూరాబాద్ ప్రజలకు రెండోవిడత దళితబంధు నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజూరాబాద్‌లోని ఓ దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగితే ప్రభుత్వం స్పందించనేలేదని, ఆ ఘటనలో బాధితులకు తన వేతనం నుంచి రూ.4 లక్షలు అందజేశానని, ప్రభుత్వం రూ.లక్ష చొప్పున పరిహారం అందించాలని కోరారు.